# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 21-08-2025




వరంగల్ : తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతరకు ప్రభుత్వం రూ.150కోట్ల నిధులను కేటాయించింది. వీటిలో కీలకమైన పంచాయతీరాజ్, ఆర్అండ్బీ, ఇరిగేషన్, గిరిజన సంక్షేమశాఖ, ఆర్డబ్ల్యుఎస(పారిశుద్ధ్యం) శాఖలకే రూ.90.87కోట్ల నిధులు కేటాయించారు. వచ్చే ఏడాది జనవరి 28వ తేదీ నుంచి నాలుగురోజుల పాటు జరిగే మహాజాతరకు కోటిన్నర మందికి పైగా భక్తులు పాల్గొంటారనే అంచనాలతో ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించటంతో పాటు ప్రశాంతంగా తల్లులను దర్శించుకునేలా ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయింపులు చేసింది. ఐదు నెలల ముందే నిధులు విడుదల కావటంతో నాణ్యతతో పనులు నిర్వహించేలా అధికారయంత్రాంగం దృష్టి పెట్టే అవకాశం ఉంది. పదేళ్ల తరువాత భారీ మొత్తంలో నిధులు కేటాయింపులు చేయటంతో హర్షం వ్యక్తం అవుతోంది. మేడారం మహాజాతరకు ప్రభుత్వం రూ.150కోట్ల నిధులను విడుదల చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజుల పా టు మహాజాతరను నిర్వహించనున్నా రు. తెలుగు రాష్ట్రాలతో పాటు చత్తీసగడ్, ఒరిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ప్రకృతి దైవాలైన సమ్మక్క, సారలమ్మలను దర్శించుకునేందుకు రానున్నారు.




# నిధుల వరద

- రాబోయే మేడారం మహా జాతరకు రూ.150 కోట్ల కేటాయింపు - వీటిలో ఐదు కీలక శాఖలకు రూ.90.87 కోట్ల నిధులు
- ఈ సారి ఐదు నెలల ముందే నిధులు విడుదల - పారదర్శకంగా, శాశ్వత, నాణ్యతతో పనులు చేపట్టేందుకు అవకాశం

## గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన
# జిల్లా కలెక్టర్, ఎస్పీ

-కాళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

- లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- సమన్వయంతో అధికారులు పనిచేయాలి
-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**కాళేశ్వరం. ఆగస్టు 20, ప్రజా జ్యోతిః** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులకు భారీగా వరద నీరు చేయడంతో ఆయా ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు...

మిగతా 4లో...






## కృత్రిమ ఎరువుల కొరత
# సృష్టిస్తే కఠిన చర్యలు

- ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయాలి
- రైతులను ఇబ్బంది పెడితే లైసెన్సులు రద్దు చేసి చర్యలు తీసుకుంటాం
- జిల్లా వ్యాప్తంగా ఎరువుల దుకాణాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన యంత్రాంగం
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మిగతా 4లో...

## కోనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సామాగ్రి పంపిణీ




**చెన్నారావుపేట ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం, కోనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, ప్లేట్లు, బాటిల్ గ్రామానికి చెందిన మైదం రాకేష్ పంపిణీ చేశారు. సోమవారం తమ ప్రియతమ నాయకుడు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అలాగే తన కుమారుడి శ్రీవర్ధన్ మొదటి జన్మదిన సందర్భంగా సుమారు 10వేల విలువ గల సామాగ్రి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందజేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు 35 బ్యాగులు, 35 ప్లేట్లు, 35 బాటిల్లు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు జయప్రకాష్, రమేష్, శ్రీనివాస్, నాగమణి, అశోక్, జావేద్ అలీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

**చెన్నారావుపేట ఆగస్టు 20( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధి 81 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు....ఈ సందర్భంగా సిద్దన రమేష్ మాట్లాడుతూ దేశంలో సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికిన ఆధునిక భారత నిర్మాత యువతకు స్ఫూర్తి ప్రధాత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ని ఆధునిక బారత రూప శిల్పి దేశంలో భారీ విదేశీ పెట్టుబడులను ఆకర్షించిన మార్గదర్శి అని అన్నారు.. అన్నారు..పల్లెకు పట్టం కట్టి దేశాన్ని టెక్నాలజి వైపు నడిపి ఐటీ రంగం లో భారత్ దేశాన్ని అగ్రగామిగా నిలపడానికి తన జీవితాన్నే త్యాగం చేసి ఎంతో మంది యువతకు సూర్తి ప్రదాత భారత రత్న మరియు దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ ని ఆయన అన్నారు..అనంతరం పండ్లు పంపిణీ చేశారు...ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ మండల కార్యదర్శి లు భూక్య మోహన్ నాయక్ చెవ్వ వెంకన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరే కుమార స్వామి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ప్రచార కార్యదర్శి మాధారపు చరణ్ నాయకులు బొంత శ్రీను కుండే కుమార స్వామి మాజీ ఎంపిటిసి రమ భాయ్ మైబు సింగ్ రాథోడ్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ గ్రామ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్ జయేందర్ రెడ్డి ముత్యం భద్రయ్య శ్రీనివాస్ రెడ్డి మెంతుల రమేష్ మారెల్లి కుమారస్వామి తోట రాము మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఫయాజ్ ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ నాని సప్పిడి నరేష్ గుగులోత్ రవి భద్రు లక్క రాజు తోట శ్రీను రాంసింగ్ కొమురయ్య రవి లచ్చిరాం నవీన్ రమేష్ నర్సయ్య శివయ్య ఓంకార్ కట్టయ్య కొమురయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ హయాంలో ఎవరికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు

### అవగాహన లేని మాటలు మానుకోవాలి

### బిఆర్ఎస్ నాయకుల తీరుపట్ల కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రం లోనీ ప్రెస్ క్లబ్ ఆవరణంలో కాంగ్రెస్ నాయకులు పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి వామన్ రావు,కట్కం అశోక్ పాత్రికేయులతో మాట్లాడుతు ప్రమాదవశాత్తు కరెంటు షాక్ కు గురైతే ఎక్కడైనా ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తారనే విషయం తెలుసుకొని బి.ఆర్.ఎస్ నాయకులు మాట్లాడాలని హితవు పలికారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మంథని నియోజక వర్గం లోని మేడిగడ్డ వద్ద గోదావరి నదిలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబాలకు రాష్ట్ర మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా అందించారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మీ నాయకుడు ఎమ్మెల్యే గా ఉండి గోదావరి ప్రాంతంలో ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారా అంటూ ప్రశ్నించారు. గతంలో కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన రైతుల కుటుంబాలకు శ్రీధర్ బాబు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇప్పించిన దాఖలాలు అనేకం ఉన్నాయని అన్నారు. తెలవకుండా మాట్లాడడం భావ్యం కాదని ఇకముందు అయినా తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట సమ్మయ్య, కడార్ల నాగరాజు, కలికోట ధనంజయ్, వెంకటరమణ పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి : ఆర్డీవో వెంకన్న

**జనగామ, (కొడకండ్ల) ఆగస్టు 20 (ప్రజాజ్యోతి ) :** భూభారతి దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని ఆర్డిఓ వెంకన్న రెవిన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం సందర్శించిన ఆయన భూభారతి దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పథకాలు కళ్యాణ లక్ష్మి, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్, మీసేవ సర్టిఫికెట్ల జారిని పరిశీలించారు దరఖాస్తుదారులకు ఇబ్బంది కలగకుండా సర్టిఫికెట్లు త్వరగా జారీ చెయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కోలా చంద్రమోహన్, డీ టి పద్మజ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## కాట్రపల్లి లో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి ఆగస్టు 20 ప్రజా జ్యోతి:** పాలకుర్తిశాసనసభ్యురాలుజిహనుమాండ్ల యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు, అర్హులైన వారందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలోబుధవారం పాల్గొన్న కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో 10 సంవత్సరాల నిరీక్షణకు తెరదించుతూ అర్హులైన పేద ప్రజలకు గ్రామపంచాయతీ ఆవరణలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు జైపాల్ రెడ్డిరేషన్ డీలర్లు కుకుడపు ప్రభాకర్ బూడిద వెంకన్నగ్రామ పార్టీ నాయకులు చిట్యాల యాకయ్య, చిట్యాల సత్తయ్య, తాటి పెల్లి నాగేష్, గుండ్లపల్లి మధు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బూడిద మహేష్, కందుకూరి చిన్న వెంకన్న,కందుకూరి యాకయ్య, అనుముల వెంకన్న, నూనెముంతల శ్రవణ్,గ్రామ ప్రజలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## దుకాణదారులు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలి

**కాళేశ్వరం. అగస్ట్ 20, ప్రజా జ్యోతి:** కాళేశ్వరంలోని గోదావరినది తీవ్ర ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పుష్కర ఘాట్ వద్ద దుకాణ దారులు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతానికి తరలి వెళ్లాలని గ్రామ కార్యదర్శి సత్యనారాయణ మైకు ద్వారా సూచించారు. గోదావరి క్రమేపీ పెరుగుతున్నందున బుధవారం నాటికి పుష్కర ఘాట్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనేపథ్యంలో గోదావరి నది పెరిగే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా పుష్కర ఘాట్ ఇరువైపులా ఉన్న దుకాణ యజమానులు దుకాణాలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు ప్రాంతాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.



# రేగొండ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైని సన్మానించిన పలువురు నాయకులు



**ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ ఆగస్టు 20:** జయశంకర్ భూపాలపల్లి జిల్లారేగొండ మండల స్థానిక పోలీస్ స్టేషన్ లోని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాజేష్ ను రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య మరియు మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టినటువంటి ఎస్సై రాజేష్ కు స్వీట్లు తినిపించి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేగొండ మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు పట్టె%శీ% శంకర్,కాంగ్రెస్ పార్టీ రేగొండ టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ రేగొండ మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రమాద దేవి,రేగొండ టౌన్ మాజీ ఉపసర్పంచ్ గండి తిరుపతి గౌడ్,ఉమ్మడి రేగొండ మండల బీసీ సెల్ అధ్యక్షులు పొనుగంటి వీరబ్రహ్మం,ఉమ్మడి రేగొండ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు రవీందర్ నాయక్,ప్రధాన కార్యదర్శి స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలేపాక ప్రసంగి,రామారావు,నారాయణపురం మాజీ సర్పంచ్ గైకోటి రవి,కాంగ్రెస్ నాయకులు ఖ్యాతం సదయ్య,బొజ్జం రవి,తిరుపతి గౌడ్, జున్ను సదానందం,సురేష్,ఉమ్మడి రేగొండ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాస ప్రశాంత్,యువజన నాయకులు ఎంకే తరుణ్,యువజన కాంగ్రెస్ రంగయ్యపల్లి గ్రామ అధ్యక్షుడు,కొమ్మురాజు భాస్కర్ ఉపాధ్యక్షుడు పున్నం సాయి,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు కోయిల కార్తీక్ పాల్గొన్నారు.

# అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదంచేయండి



**కొత్తగూడ ఆగస్టు 20 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం ఎదుక్కుంటున్న అనేక సమస్యలపై నిరంతరం పోరాడుతున్న **అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రథమ మహాసభ** లు జయప్రదం చేయాలని ఐక్య రైతు సంఘం కొత్తగూడ మండల అధ్యక్ష,కార్యదర్శులు కంగాల పాపయ్య ముద్రబోయిన కొమ్మాలు లు పిలుపునిచ్చారు. కొత్తగూడ మండల కేంద్రంలో నేడు రాష్ట్ర మహాసభల పోస్టర్స్ నేడు విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 25, 26 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది సభ్యత్వం కలిగిన అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు జరుగుతున్న మహాసభలలో రైతాంగం పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్న సవతి తల్లి ప్రేమను చర్చించి భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను చేపట్టనున్నమని తెలిపారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యంగా నేడు యూరియా తీవ్రమైన కొరత, బ్యాంకులు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వకపోవడం, రైతుబండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానన్న మోడీ ప్రభుత్వం హామీ బుట్ట దాతలు కావడం, వ్యవసాయ మార్కెట్ల చట్ట సవరణ ముసాయిదాలు తిరస్కరిస్తూ అనేక ఇతర కీలక అంశాలపై చర్చించనున్నామని తెలిపారు. సుమారు 30 జిల్లాల నుండి ఎంపిక చేయబడిన ప్రతినిధులు హాజరవు ఈ మహాసభలకు 25న బహిరంగ సభ 26న మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. ఈ మహాసభలకు **మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్, మాజీ చీఫ్ జడ్జి చంద్రకుమార్, రైతు సంఘం ఆలిండియా కన్వీనర్ విమల్ త్రివేదిసిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఇల్లందు మాజీ గుమ్మడి నరసయ్య** తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిత్తారి పాపయ్య, రాజబోయిన రాజు, జాడి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరల పట్ల విద్యార్థులు అప్రమత్తతో ఉండాలి!

**– కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్**



**కొత్తగూడ ఆగస్టు 20 ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి జడ్పీ హైస్కూల్లో ఎస్.ఐ రాజు కుమార్ విద్యార్థులకు సొసైటీలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజకుమార్ మాట్లాడుతూ పెరుగుతున్న సైబర్ నేరాలపట్ల విద్యార్థులు అవగాహనతో ఉండాలని వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. గుడ్ టచ్ %-% బ్యాడ్ టచ్, స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, సోషల్ మీడియా వలలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో జరిగే మోసాలు, మహిళలపై నేరాలు, ఈవ్ టీజింగ్‌పై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే టోల్ ఫ్రీ 1930కి కాల్ చేయాలని సూచించారు. విద్యార్థులు నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణు వర్ధన్, ఉపాధ్యాయ బృందం, కానిస్టేబుల్ లు ప్రశాంత్, కిషోర్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

**సాంకేతిక రంగానికి పునాది వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన దూరదృష్టి కలిగిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని, ప్రపంచదేశాల్లో దేశాన్ని బలమైన దేశంగా చేయడానికి రాజీవ్ చేసిన కృషి, సేవలు మరువలేనివని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఅన్నారు. బుధవారం భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ఇతర కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కేకు కట్ చేసి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే విలేకరుల తో మాట్లాడుతూ దేశానికి సమాచార, సాంకేతిక రంగానికి పునాది వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. యువతకు శక్తి ఇచ్చిన నాయకుడిగా రాజీవ్ గాంధీ ఎప్పటికీ అందరికీ గుర్తుండిపోతారన్నారు. రాజీవ్ గాంధీ టెలీకమ్యూనికేషన్, రక్షణ, వాణిజ్య, విమానయాన సంస్కరణలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. విద్యావకాశాల సమానత్వం కోసం నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ను తీసుకొచ్చినట్టు ఆయన గుర్తుచేశారు. యువత ప్రయోజనాలే లక్ష్యంగా ఐటీ, విద్య రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్ గాంధీ రాజకీయాల్లో కూడా వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. 61వ రాజ్యాంగ సవరణతో ఓటేసేందుకు కనీస వయసు 21 నుండి 18 ఏళ్లకు తగ్గించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని ఎమ్మెల్యే అన్నారు. 91 పార్లమెంట్ ఎన్నికల్లో 40 శాతం టికెట్లను యువతకు కేటాయించి తాను మాటలకారి కాదని, చేతల్లో చూపిస్తానని రాజీవ్ గాంధీ నిరూపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సద్భావన దివస్ మేరా యువభారత్




**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, ఆగస్టు 20:** బుధవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల భూపాలపల్లిలో మాజీ దివంగత ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీజయంతినిపురస్కరించుకొని కళాశాలలోసద్భావనదివస్‌మేరా యువభారత్ కార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఆవరణ లు మొక్కలు నాటి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి మేరా యువభారత్ వాలంటరీ సురేష్ , అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ బి వెంకన్న మరియు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి అనిల్ కుమార్ మరియు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందంపాల్గొన్నారు .

# కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

- ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయాలి
- రైతులను ఇబ్బంది పెడితే లైసెన్సులు రద్దు చేసి చర్యలు తీసుకుంటాం
- జిల్లా వ్యాప్తంగా ఎరువుల దుకాణాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన యంత్రాంగం - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మరిపెడ,ఆగస్టు20(ప్రజాజ్యోతి):** డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరాగాంధీ సెంటర్ వెంకటేశ్వరఎరువులు దుకాణం, సాలార్ తండ ప్రాంతాలలోని ఫర్టిలైజర్ షాపులను,మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజి,కురవి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను,గోడౌన్ ల లోని ఎరువుల నిల్వలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టాకు నమోదును అధికారులతో కలిసి పరిశీలించారు.ఎరువుల రైతులతో మాట్లాడారు.ఎరువుల గురించి ఆందోళన చెందరాదని సమృద్ధిగా నిలువలు ఉన్నట్లు తెలియజేశారు. యూరియాను కొనుగోలు చేసేటప్పుడు రైతులు భూమి వివరాలు ఆధార్ కార్డును పరిశీలించి ఇవ్వవలసిందిగా వ్యాపారస్తులకు సూచించారు. ఆన్లైన్ విధానం ఓపి ఎంఎస్ ద్వారా మాత్రమే యూరియాను పంపిణీ చేయాలన్నారు.అనవసరంగా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే, అధిక ధరలకు విక్రయించిన,అక్రమ నిలువలు చేసిన,శాఖపరమైన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని,వారు హెచ్చరించారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నుండి జిల్లాకు కావలసిన డిమాండ్ మేరకు యూరియాను తెప్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు.మరిపెడ మండలం తానంచర్ల,దంతాలపల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప టెండరస్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన (రెవెన్యూ)అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ షాపులోని స్టాక్ నిల్వలను,తీసుకున్న వారి రశీదు లను తనిఖీ చేశారు.ఈ తనిఖీలో వ్యవసాయ శాఖ అధికారులు, విజయనిర్మల,శ్రీనివాస్,సంబంధిత మండలాల తహసిల్దార్ లు, రాజేశ్వరరావు,కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

-కాళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ- లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-సమన్వయంతో అధికారులు పనిచేయాలి-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,



**కాళేశ్వరం. ఆగస్టు 20, ప్రజా జ్యోతి:** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులకు భారీగా వరద నీరు చేయడంతో ఆయా ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు ఈ క్రమంలో కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద గోదావరి నది నీటి మట్టం 12మీటర్ల పై న పెరుగుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసునట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం కాళేశ్వరంలో గోదావరి, సరస్వతి ఘాట్ల వద్ద వరద ఉధృతిని జిల్లా ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి ఆయన పరిశీలించారు. బుధవారం ఉదయం 7 గంటలకు సి డబ్ల్యూసి నివేదిక ప్రకారం 12.220 అడుగులకు నీరు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల ప్రాణరక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.గోదావరి నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులలో సేవలు అందించడానికి ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డీ ఆర్ ఎస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన 9030632608 నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ప్రజలకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.గోదావరి నది తీర ప్రాంతాలకు వెళ్లరాదనికోరారు.వరద నీటిలో వాహన ప్రయాణాలు చేయరాదని పిల్లలు,వృద్దులను జాగ్రత్తగా ఉంచాలని సూచించారు.అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలన్నారు.అనంతరం అన్నారం వెళ్ళు రహదారిలో చంద్రుపల్లి వద్ద కాజ్ వే పై నీళ్లు చేరిన ప్రాంతాన్ని వారు పరిశీలించారు.పూర్తిగా నీరు తగ్గే వరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడ్లు కొనసాగించాలని ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,మహదేవపూర్ తహసీల్దార్ రామారావు, ఎంపీడీఓ రవీంద్రనాథ్, మహదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై తమాషా రెడ్డి, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన కుమ్మరి మండల సంఘం ఎన్నిక



**ప్రజా జ్యోతి ప్రతినిధి కొత్తపల్లి గోరి ఆగస్టు 20:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలంలో కుమ్మరి సంఘం మండల కమిటీని జిల్లా నాయకులు ఆకారపు శంకర్ , చిలువేరు సుధీర్, భూపాలపల్లి మండల అధ్యక్షులు ఇటుకల రమేష్ ఆధ్వర్యంలో మండల కమిటీ అధ్యక్షునిగా చిగురు మామిడి రాజేందర్ ని,ప్రధాన కార్యదర్శిగా ఆరేపల్లి కిషన్, ఉపాధ్యక్షులుగా కానుగుల తిరుపతి,కందికొండ శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రేగొండ మండలం కనిపర్తి రాజు, అలాగే చిగురు మామిడి రాజు మరియు భూపాలపల్లి మండలం నుండి ఇటుకల రాజేందర్, ఆకారపు వేణు పాల్గొనడం జరిగింది.

# అత్యవసర సేవలకు పోలీసు యంత్రాంగం సిద్ధం

**ఎస్పి కిరణ్ ఖరే.**



**కాళేశ్వరం, ఆగస్టు 20, ప్రజా జ్యోతి:** అత్యవసర సేవలు అందించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. బుధవారం నాడు కాళేశ్వరంలోని గోదావరి వరద ఉధృతిని పరిశీలించేందుకు కలెక్టర్ తో కలిసి గోదావరి ఘాట్ వచ్చిన సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ అత్యవసర సేవలు అందించేందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నామని. ఏదేని అత్యవసర పరిస్థితిలో పోలీస్ కంట్రోల్ రూము 100 కు కాల్ చేయాలని తెలిపారు. వరదల పరిసరాల్లోకి ప్రజలు వెళ్లకుండా పోలీస్ పటిష్ట నియంత్రణ చేయాలని సూచించారు. ఎగువ ప్రాజెక్టు ల నుండి వరద వస్తున్నందున ఎప్పటికప్పుడు వరద సమాచారం ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.అనంతరం అన్నారం వెళ్ళు రహదారిలో చంద్రుపల్లి వద్ద కాజ్ వే పై నీళ్లు చేరిన ప్రాంతాన్ని వారు పరిశీలించారు.పూర్తిగా నీరు తగ్గే వరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడ్లు కొనసాగించాలని ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,మహదేవపూర్ తహసీల్దార్ రామారావు, ఎంపీడీఓ రవీంద్రనాథ్, మహదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై తమాషా రెడ్డి, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులకు బిజెపి నాయకుల పరామర్శ,



**శాయంపేట ఆగస్టు 20 ప్రజా జ్యోతి:** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిజెపి బూత్ అధ్యక్షుడు కన్నబోయిన రమేష్ తండ్రి కన్నెబోయిన సారయ్య ఇటీవల మృతి చెందాడు విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి బుధవారం మృతుడి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రవి కిరణ్ గౌడ్, చదువు రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపం ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి : ఇన్స్పెక్టర్ భూక్య రాజేష్



**డోర్నకల్ ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)....** వినాయక మండపం ఏర్పాటుకు డోర్నకల్ ప్రజలు ముందుగానే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అనుమతి పత్రం పొందాలని డోర్నకల్ ఇన్స్పెక్టర్ భూక్య రాజేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండపం ఏర్పాటుకు లింక్ ద్వారాఆన్‌లైన్‌లో అప్లై చేసిన తర్వాత సంబంధిత పోలీస్ స్టేషన్‌కు దరఖాస్తు కాపీ సమర్పించాలని తెలిపారు. మండపాలను రహదారులు,అంబులెన్స్ మార్గాలు, అగ్నిమాపక వాహనాల మార్గాలకు అడ్డంకులు కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా అమర్చాలని, షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకొని ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు తప్పనిసరిగా ఉంచాలని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలని.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగులు వాడరాదనీ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు.లౌడ్‌స్పీకర్లు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, అధిక శబ్దం, డీజే మ్యూజిక్ వాడరాదని పేర్కొన్నారు. ఊరేగింపుల కోసం ముందస్తు అనుమతి తీసుకుని, పోలీసులు సూచించిన మార్గంలోనే జరపాలని, ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వాలంటీర్లను నియమించుకోవాలని తెలియజేశారు.విద్వేషపూరిత ప్రసంగాలు చేయరాదు..జాతి, మత,కులభావోద్వేగాలను దెబ్బతీసే నినాదాలు, పాటలు,ప్రసంగాలు చేయరాదని,సఖ్యత,శాంతియుత వాతావరణంలో ఊరేగింపులు కొనసాగించాలని అన్నారు. మండప పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకొని,పండుగ అనంతరం చెత్తను సక్రమంగా తొలగించాలని సూచించారు. ప్రతి మండపంలో పగలు, రాత్రి సమయాల్లో కనీసం ఇద్దరు వాలంటీర్లు విధులు నిర్వర్తించాలని, వారు భద్రత, ట్రాఫిక్, పరిశుభ్రత విషయాలను పర్యవేక్షించాలని చెప్పారు.అవసరం ఉన్న మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటలు పని చేసేలా చూడాలని రికార్డింగ్ ఫుటేజ్‌ను భద్రపరచాలని తెలిపారు. విగ్రహ నిమజ్జనం అధికారులు సూచించిన ప్రదేశాల్లోనే జరపాలనీ, నదులు, చెరువులు కలుషితం కాకుండా పర్యావరణ హిత చర్యలు తీసుకోవాలన్నారు. అప్లై చేసే విధానం గానీ లేదా మీ మండపం దగ్గర ఎలాంటి సందేహాలు ఉన్నా 8712656942 డోర్నకల్ పోలీస్ స్టేషన్ నెంబర్) కు కాల్ చేయగలరనీ, లేదా మీ గ్రామానికి చెందిన విలేజ్ పోలీస్ ఆఫీసర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవాలని పేర్కొన్నారు. 24/7 పోలీసుల సహాయం కోసం, తక్షణ సహాయం అవసరమైనప్పుడు డయల్100 కి కాల్ చేయగలరని కోరారు. వినాయక చవితి పండుగను ఆనందకరంగా, సురక్షితంగా, పర్యావరణహితంగా జరుపుకోవాలని తెలియజేశారు.

# సరిపడా యూరియా ఉంది సమయానికి ఫర్టిలైజర్ షాప్ లు తెరవాలి

**రైతులను ఇబ్బంది పెట్టొద్దు : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** వానాకాలం పంటకు సరిపడ యూరియా ఉందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం నెల్లుట్ల, లింగాల ఘనపూర్ మండలంలోని ఆగ్రోస్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ నిలవలను, రైతు వారీగా యూరియా కొనుగోలు వివరాలను పరిశీలించారు. ఎక్కువ రద్దీ కాకుండా ఉదయాన్నే షాప్ లను తెరవాలని రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సరిపడా యూరియా ఎప్పటికప్పుడు సరఫరా అవుతోందని రైతులు ఆందోళన చెందాలిసిన అవసరం లేదన్నారు. ఎవరైన కృత్రిమ కొరత సృష్టించాలని చేసిన, అధిక ధరలకు విక్రయించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఎరువుల దుకాణంలో ఒక్కో రైతు



వారీగా కొనుగోలు చేసిన వివరాలు రిజిస్టర్లు అప్డేట్ గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ వల్లే నేను మంత్రి స్థాయికి ఎదిగా

**- ఆయన ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే నేను లీడర్ గా నిలిచా**

**- రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ సిటీ, ఆగస్టు20(ప్రజాజ్యోతి):** మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ నాడు ఆయన హయాంలో స్థానిక సంస్థల్లో ఇచ్చిన రిజర్వేషన్ల వలనే తాను ఈనాడు మంత్రి స్థాయికి ఎదిగానని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆయన ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే తాను లీడర్ గా నిలిచానని అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వరంగల్ ఎంజీఎం సెంటర్లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ అని ఆయన ఈ దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రాణాలర్పించారని మంత్రి కొండా సురేఖ కొనియాడారు. దేశంలో పారదర్శక పరిపాలన అందించడానికి సాంకేతికతను జోడించాలని ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచన చేశారని పేర్కొన్నారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్ ను నిర్ణయించే అవకాశం కల్పించారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించిన దార్శనికుడన్నారు. కంప్యూటరును దేశానికి





పరిచయం చేసిన మహనీయుడన్నారు. టెలికాం రంగంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. రాజీవ్ స్ఫూర్తితో ఆనాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీకి పునాది పడిందన్నారు. రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణను ఆర్థికంగా,సామాజికంగా తమ నాయకుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ముందుకు తీసుకెళు తున్నమన్నారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ లాంటి సామాజిక సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. రాజీవ్ గాంధీని దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎరువుల అందించడంలో విఫలమైంది

**సిపిఐ ( ఎం)**



**పాలకుర్తి ఆగస్టు 20/ ప్రజా జ్యోతి /** దేశానికి రైతే రాజు అన్నదాత సుఖీభవ అంటు ప్రభుత్వాలు రైతాంగానికి పూర్తిస్థాయిలో యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కమిటీ సభ్యులు సోమసత్యం బుధవారం ఆరోపించారు నియోజకవర్గ కేంద్రంలో కోఆపరేటివ్ సొసైటీ సహకార సంఘం గోదాంలో యూరియా కొరకు బారులు తీరిన రైతుల సమస్యలను సిపిఐ (ఎం) బృందం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలకు యూరియా అందుబాటులో లేక రైతులు ఎరువుల కోసం కార్యాలయంలో ఎదురుచూసి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రైతు పంట అవసరాలను దృష్టిలో పెట్టుకొని యూరియాను సకాలంలో అందించాలన్నారు. పంటల సాగు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న రైతన్నకి యూరియా సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. ప్రభుత్వాలు రైతులకు ఎరువులు అందించి పంటలను ఆదుకోవాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో చెరుపల్లి కొమురయ్య, నర్సిరెడ్డి, అంజిరావు, నరసయ్య, బి వెంకటయ్య, యాదమ్మ, సోమల్లయ్య, వెంకన్న, రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు లారీ యూనియన్ లో విభేదాలు- కార్మికుల ఆవేదన



**వరంగల్ సిటీ, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):**వరంగల్ లోని ఓరుగల్లు లారీ ఓనర్స్ అసోసియేషన్ లో అంతర్గత విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. యూనియన్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఫిరోజ్, అజ్మత్ లతో పాటు సర్వర్ పాషా, లక్ష్మణ్, పీటర్, యూసుఫ్ అనే వ్యక్తులు వర్తమాన కార్యవర్గం మరియు సాధారణ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఓరుగల్లు లారీ యూనియన్ అసోసియేషన్ ఆరోపించింది. గొర్రెకుంట శివారులో జరిగిన మీడియా సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు ఎండి షకీల్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్, ఇజిగిరి శంకర్ మరియు పలువురు సభ్యులు మాట్లాడుతూ గతంలో ఫిరోజ్, అజ్మత్ యూనియన్ అధ్యక్షులుగా ఉన్నప్పుడు సుమారు రూ. 32 లక్షల కార్మికుల చిట్టి డబ్బులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈ డబ్బుల గురించి లెక్క అడిగినందుకు, వారు రాజకీయ అండదండలతో తమను బెదిరిస్తున్నారని, అక్రమ కేసులు పెట్టిస్తున్నారని వాపోయారు.రాజకీయ జోక్యం, పోలీసుల వైఖరిపై ఆందోళనస్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేరు చెప్పుకొని ఫిరోజ్, అజ్మత్ కార్మికులను మానసికంగా వేధిస్తున్నారని యూనియన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఇరువర్గాలతో మాట్లాడి, దుర్వినియోగం చేసిన డబ్బులకు లెక్క అప్పజెప్పాలని సూచించినా, వారు పట్టించుకోవడం లేదని తెలిపారు. అంతేకాకుండా, పోలీసులు సైతం ఫిరోజ్, అజ్మత్ లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, తమ ఫిర్యాదులను స్వీకరించడం లేదని ఆరోపించారు. లారీ కార్మికుల సమస్యకు రాజకీయ రంగు పులిమి, వారిని తీవ్ర గందరగోళానికి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. 150 మంది లారీ యజమానులకు తీవ్ర ఇబ్బందులుగొర్రెకుంటలోని లారీ పార్కింగ్ స్థలాన్ని ప్రస్తుత కమిటీ లీజుకు తీసుకున్నప్పటికీ, ఫిరోజ్, అజ్మత్ లు అడ్డుకుంటున్నారని యూనియన్ సభ్యులు తెలిపారు. అంతేకాకుండా, యూరియా లారీలను లోడింగ్ చేయనివ్వకుండా గోదాముల వద్ద అడ్డుకుంటున్నారని, దీని వల్ల దాదాపు 150 మంది లారీ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, భయభ్రాంతులకు గురవుతున్నారని వివరించారు. లారీ కార్మికుల స్థలంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి కార్మికులను మరింత ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జోక్యం కోరిన కార్మికులు ఈ పరిస్థితులన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకొని, 150 మంది లారీ కార్మికులకు అండగా నిలవాలని యూనియన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఫిరోజ్, అజ్మత్ ల ఆగడాలను అరికట్టి, కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో లారీ అసోసియేషన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కిట్స్ లో ఎఐ ఆధారిత సైబర్ భద్రతా శిక్షణ

**హసన్ పర్తి, ఆగస్టు-20(ప్రజాజ్యోతి):** కృత్రిమ మేధస్సు ఆధారిత సైబర్ భద్రతపై వారం రోజులపాటు ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని కిట్స్ వరంగల్‌లో ప్రారంభించారు. ఎఐసీటీఈ%-%అటల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం ఆగస్టు 18 నుంచి 23 వరకు కొనసాగనుంది. ఈ శిక్షణా కార్యక్రమ పోస్టర్‌ను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి బృందంతో కలిసి ఆవిష్కరించారు. సాంప్రదాయ సైబర్ భద్రతా పద్ధతులు, ఆధునిక ఎఐ ఆధారిత రక్షణ వ్యూహాల మధ్య అంతరాన్ని తగ్గించడమే ఈ శిక్షణ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అధ్యాపకుల బోధనా నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన ఉద్దేశమని వివరించారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ అశోకరెడ్డి, డీన్ ఆర్%అ%డి డాక్టర్ ఎం. వీరారెడ్డి కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సైబర్ ముప్పులను గుర్తించడం, నిరోధించడం, ప్రతిస్పందించడానికి ఎఐ%-%ఎంఎల్ సాధనాల వినియోగం కీలకమని, జాతీయ సైబర్ వ్యూహాలతో అనుసంధానించి పరిశోధన%-%ఆవిష్కరణలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. సి.ఎస్.యన్ విభాగాధిపతి డాక్టర్ వి. శంకర్ మాట్లాడుతూ, విద్యార్థులు పోటీ పరీక్షలు, పరిశ్రమ ధృవపత్రాలు, వాస్తవ సవాళ్లలో



రాణించడానికి ఈ శిక్షణ ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. వెంకట్రాములు మాట్లాడుతూ, ఈ శిక్షణ ద్వారా చొరబాటు, మాల్వేర్ గుర్తింపుకు ఎఐ ఆధారిత నమూనాలను రూపొందించి పరీక్షించే అవకాశముంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఆల్ఇండియా నలుమూలల నుంచి వచ్చిన 142 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. కెమిస్ట్రీ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ %ఆ% పిఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకర చారి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**- విద్యార్థి పోరుగర్జన జిపి యాత్ర రథసారధి,ఎస్ఎఫ్ఐ- మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు**

**మరిపెడ,ఆగస్టు20(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జీపుయాత్ర మూడవరోజు మరిపెడ మండలానికి చేరుకుంది..అనంతరం 500 మంది విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకజ వచ్చి 20 నెలలు అవుతున్న కనీసం రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని విమర్శించారు..మరిపెడ మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు అధికారులు విఫలమయ్యారని మండిపడ్డారు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అనేక రకాల సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరిపెడ మండలాన్ని విద్యా పరంగా అభివృద్ధి బాటలో



నడిపిస్తామని చెబుతూ,అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి పోరగాంచిన తీపియాత్ర బృంద సభ్యులు మహమ్మద్ అమీర్,గుండ్ల రాకేష్, పొడవుంద ఉదయ్,కళ్యాణి,ఆకాష్, శృతి,మహేష్,సమీర్,బాసు తదితరులు పాల్గొన్నారు.

# భూమి కబ్జా యత్నం- ఎస్టీ రైతు ఆవేదన

**హుస్సేన్ నాయక్‌ను కలిసిన వెలికట్టే గ్రామ రైతు బాబురావ్**

**తొర్రూరు, ఆగస్ట్ 20 ( ప్రజా జ్యోతి ):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెలికట్టే గ్రామ శివారులో రెండు ఎకరాల భూమిపై కబ్జా ప్రయత్నం జరుగుతోందని పెద్దమంగ్య తండాకు చెందిన రైతు జాటోతు బాబురావ్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నంబర్ 185/సి/3/2 లోని రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి, పట్టాదారు పాస్‌బుక్ కూడా పొందానని ఆయన తెలిపారు. తన భూమిలోకి అనుమాండ్ల రాంరెడ్డి, బిళ్ళ యాదిరెడ్డి, అలమంచ శ్రీనివాసరెడ్డి, కందుకూరి కృష్ణమూర్తి, శ్రీరామ్ ప్రవీణ్, తుమ్మ శిరీష, రాధ తదితరులు సర్వే నంబర్ 162, 168లో ప్లాట్లు కొనుగోలు చేశామని చెబుతూ తన భూమిలోకి అక్రమంగా ప్రవేశించారని ఆరోపించారు. నా భూమిపై సివిల్ కేసు తొర్రూరులో పెండింగ్‌లో ఉండగానే, వారు కబ్జా ప్రయత్నాలు చేస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు లేవు. కబ్జాదారుల నుంచి నా భూమిని రక్షించండి, న్యాయం చేయండి అంటూ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ ను వేడుకున్నారు. నా భూమిని కబ్జా చేసిన వారిపై కేసు చేయాలని బాధితులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జె. బద్రు, జే. శ్రీను, జె.లచ్చిరాం, జె.నారన్



మరియు తదితరులు పాల్గొన్నారు. .......ఆధారాలను బట్టి కేసు నమోదుచేశాం.... తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్.....

తొర్రూరు మండలం వెలికట్టె గ్రామ శివారులో సర్వేనెంబర్ 168 భూమి ప్లాట్లుగా చేయబడి కొన్నట్లుగా గత ఏడు సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్ పత్రాలు, నాలా పన్ను పత్రాలు ఆధారాలు అనుమాండ్ల రామ్ రెడ్డి తదితర వ్యక్తుల దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నందున జాటోత్ బాబురావు వాళ్ల మీద కేసు ఫైల్ చేసినట్టుగా తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి.



**పరకాల, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి):** నడికూడ మండలంలోని చౌటుపర్తి, నడికూడ, కౌకొండ గ్రామాలలో మృతిచెందిన ఎలుగటి రవీందర్ రెడ్డి, దుప్పటి మరియమ్మ, బురం పెద్ద మల్లయ్య, గోల్కొండ శాంతమ్మ, దంచనాల కమలాకర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి. వారితోపాటు మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గార్ల లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**గార్ల,ఆగస్టు 20(ప్రజా జ్యోతి):** భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, గార్ల మండల కేంద్రంలోని స్థానిక సీతంపేట రోడ్డులో గల రాజీవ్ గాంధీ



విగ్రహానికి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ల అప్పయ్య గారు జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శ్రీమతి శంషాద్ బేగం గారు ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భుక్య అశోక్ నాయక్ గారు వారి విగ్రహానికి పూలమాల లు వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిపిన్నవయసులో భారత దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ప్రపంచంలోనే దేశాల సరసన భారత్ నీ అగ్రగామిక నిలిపారని ఇటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని వారి హయాంలో టెక్నాలజీకి పెద్దపీట వేసి, టెలి కమ్యూనికేషన్ రక్షణ, వాణిజరంగాల సంస్కరణలు చేపట్టారని, విద్యా అవకాశాల సమానత్వం కోసం నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ని తీసుకువచ్చారని వారు కొనియాడారు, ఈ జయంతి వేడుకలలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డికొండ రాము,భూక్య సర్వేశ్ నాయక్, పిచ్చయ్య గారు నలమస రమేష్, పెండ్రాల రాజు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**రాయపర్తి ఆగస్టు 20 ప్రజా జ్యోతి:** రాయపర్తి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



అనంతరంవారు మాట్లాడుతూ మాజీ ప్రధాని చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు.ఆయన చేపట్టిన కార్యక్రమాలు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్ , కృష్ణారెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, సురేందర్ రావు, నయీమ్, కాశినాదం, మాచర్ల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు లబ్ధిచేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**తొర్రూరు, ఆగస్ట్ 20 ( ప్రజా జ్యోతి ):**
ప్రతి పేదలకు అన్ని విధాలుగా లబ్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డులను బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు తొర్రూరు పట్టణంలోని రేషన్ షాప్ లో నూతన లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకొని ఆహార భద్రతతో పాటు రేషన్ కార్డులను అందించిందన్నారు. పల్లె ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, గుండాల నర్సయ్య, జలకం శ్రీనివాస్, వెంకటాచారి, తాళ్లపల్లి బిక్షం గౌడ్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి, నడిగడ్డ శ్రీనివాస్, కల్లూరి కుషాల్, రాజేష్ యాదవ్, జింజిరాల మనోహర్, ముద్దసాని సురేష్, వెలుగు మహేశ్వరి, పంజా కల్పన, జలీల్, గూడేల్లి రామచంద్రయ్య, జలగం వెంకన్న, మహేష్ యాదవ్, యశోద, దేవేందర్, రేషన్ షాప్ డీలర్లు సోమిరెడ్డి, సోమయ్య, శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు మురళి, అజయ్, నరేష్, సురేష్, బ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ జయంతి వేడుకలు



**తొర్రూరు, ఆగస్ట్ 20 ( ప్రజా జ్యోతి ):**
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూరాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవ నిర్మాత అని,ఐటీ రంగ వృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. దేశానికి సుస్థిర పాలన అందించి ఆదర్శంగా నిలిచాడని తెలిపారు.గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల్లో ఆయన అమలు చేసిన పథకాలు దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ గ్రామపంచాయతీ వ్యవస్థను బలపరిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకట చారి,యూత్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్,నాయకులు జలకం శ్రీనివాస్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి,కల్లూరి కుశాల్, ముద్దసాని సురేష్, జంజీరాల మనోహర్, జలీల్, వెలుగు మహేశ్వరి, పంజా కల్పన,బిజ్జాల అనిల్, జలగం వెంకన్న,యశోద, మహంకాల దుర్గేష్, జాటోత్ రమేష్ నాయక్, నడిగడ్డ మధు, నడిగడ్డ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**తొర్రూరు, ఆగస్ట్ 20 ( ప్రజా జ్యోతి ):**
ఆగస్టు 22,23 తేదీలలో తొర్రూరు మండల కేంద్రంలో తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం డి యాకూబ్ పిలుపునిచ్చారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతుల విజయవంతం కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి యాకూబ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మతం, మత విశ్వాసాల పేరుతో పరిపాలన కొనసాగిస్తుందని వారు అన్నారు. దేశంలో ఇప్పటికే అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని, బీహార్ లో 65 లక్షల ఓట్లను అక్రమంగా ఎలాంటి ఆధారాలు లేకుండా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఉపయోగించుకొని ఓట్లను తీసివేసి ప్రజల హక్కులను, ప్రజాస్వామ్య విలువలను అవహేళన చేస్తున్నారని వారు ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ లోఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపిస్తే కేంద్ర ప్రభుత్వం మాత్రం బీసీ రిజర్వేషన్లను ఒప్పుకుంటానికి సిద్ధంగా లేకపోవడం చాలా విడ్డూరమని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక న్యాయం, మిగతా రాష్ట్రాలలో ఒక న్యాయమా అని వారు ప్రశ్నించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం జరిగింది. బీసీ రిజర్వేషన్లు ముస్లిం లు కూడా



ఉన్నారు కాబట్టి మేము ఒప్పుకోవడం లేదు అని అనడం ఎంతవరకు సమంజసం అని వారు ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. బిజెపి పార్టీ మత విశ్వాసాలను, మూఢవిశ్వాసాలను తిప్పికొట్టాలంటే నాయకులకు తరఫీదు అవసరమని ఇలాంటి రాజకీయ శిక్షణ తరగతులు నాయకత్వాన్ని చైతన్యం కావడానికి ఉపయోగించుకోవాలి వారు అన్నారు. ఆగస్టు 22 23 తేదీల్లో తొర్రూరు పట్టణ కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య , డొనుక దర్గయ్య, జమ్ములశీను, ఎండి నజీర్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం కు పూర్వవైభవాన్ని తీసుకురావడమే రావూజీకి ఇచ్చే నివాళులు

**-సిపిఎం అధ్వర్యంలో ఘనంగా రావూజీ వర్ధంతి**

**గార్ల, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**
గార్ల: అణగారిన వర్గాల ప్రజలు, గిరిజన ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి పెత్తందార్లకు కంటి మీద కునుకు లేకుండా చేసి అమరుడైన వీరుడు ఇస్లావత్ రావూజీ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్, మండల కార్యదర్శి ఎ.సత్యవతి లు అన్నారు. వెంకటాపురం చౌరస్తా లో ఉన్న స్థూపం వద్ద ఇస్లావత్ రావూజీ వర్ధంతి ని సిపిఎం అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భాగం లోకేశ్వరావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ సిపియం పార్టీకి, పేద ప్రజలు, గిరిజనులకు రావూజీ చేసిన సేవలను కొనియాడారు. రావూజీ ఆశయసాధనకొరకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, మండల నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు,



ఎ.వీరాస్వామీ,ఐ.గోవింద్,బి.ఉపేందర్ రెడ్డి,కె.రామకృష్ణ,కై బాబు,ఎ.రామకృష్ణజి.వశ్యా,ఈ.రాము,సింగం వెంకటేశ్వర్లు,భట్టు లక్ష్మయ్య, నంద్యా,వి.మోహన్, రాంనాథం,జి.వీర భద్రం,ఎస్.కె.బాజీ తదితరులు ఉన్నారు.

## మొక్కజొన్న రైతులకు గోద్రేజ్ ఆగ్రోవెట్ నుండి శుభవార్త

**- 'అషిటక' కొత్త కలుపు మందు విడుదల**

**వరంగల్ సిటీ,ఆగస్టు 20(ప్రజాజ్యోతి):**
మొక్కజొన్న పంటలో కలుపు నియంత్రణ కోసం గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ నూతన కలుపు మందును మార్కెట్లోకి విడుదల చేసింది. ఐఎస్కే జపాన్ సహకారంతో అభివృద్ధి చేసిన ఈ వినూత్న కలుపు మందుకు 'అషిటక' అనే పేరు పెట్టారు. మొక్కజొన్న రైతులు ప్రధానంగా ఎదుర్కొనే గడ్డి మరియు వెడల్పాటి ఆకులు గల కలుపు మొక్కలను నియంత్రించడానికి అషిటక సమర్థవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. పంట ప్రారంభ దశలోనే కలుపు ముట్టడి రైతులకు తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తుంటుంది. ఈ సమస్యను




అధిగమించేందుకు, 2 నుండి 4 ఆకుల కలుపు దశలో అషిటక వాడితే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని కంపెనీ వెల్లడించింది. ఈ సందర్భంగా గోద్రేజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె. మాట్లాడుతూ,"వ్యవసాయ రంగ భవిష్యత్తును కాపాడుతూ, రైతులకు సాధికారత కల్పించే పరిశోధన ఆధారిత పరిష్కారాలను అందించడం మా లక్ష్యం. మొక్కజొన్న రైతులు పంట తొలి దశలలో కలుపు నియంత్రణ ద్వారా మెరుగైన దిగుబడులు సాధించేందుకు అషిటక ఒక శక్తివంతమైన పరిష్కారం అవుతుంది" అని పేర్కొన్నారు. అషిటక వినియోగం వల్ల పంట-కలుపు పోటీ తగ్గి, నేలలోని తేమ, పోషకాలు పంటకు సమర్థవంతంగా అందుతాయి. పుష్పించే, ధాన్యం దశల్లో మొక్కల ఆరోగ్యానికి మద్దతు లభిస్తుంది. సిఫారసు చేసిన మోతాదు ఎకరానికి 400 మి.లీ.సర్ఫ్యాక్టెంట్ 50 మి.లీ. వాతావరణ పరిస్థితుల ప్రభావంతో వచ్చే దిగుబడి నష్టాలను కూడా ఇది తగ్గిస్తుంది. పశువుల మేతతో పాటు పరిశ్రమలు, బయోఫ్యూయెల్ కోసం కూడా మొక్కజొన్నకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, రైతుల ఆదాయాన్ని స్థిరపరచడంలో అషిటక ముఖ్య పాత్ర పోషిస్తుందని గోద్రేజ్ ఆగ్రోవెట్ తెలిపింది.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (ఆగష్టు 20):** మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు రాజీవ్ గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ గాంధీ సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఏఎంసి వైస్ చైర్మన్ ఎండి రఫీ,కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్ ,మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## '100' సేవా కార్యక్రమాలు చేపట్టిన 'సనాతన హిందూ సేవా సమితి'

**వరంగల్ సిటీ, ఆగష్టు 20(ప్రజాజ్యోతి):** సనాతన హిందూ సేవా సమితి వారు ఎటువంటి ఆదరణ లేని 100 మందికి సహాయం అందించారు. సమితి వ్యవస్థాపకుడు తాళ్లపెల్లి నగేష్ సంస్థ స్థాపించి కేవలం 11 నెలల్లో 100 సేవా కార్యక్రమాలు




నిర్వహించారు. బుధవారం నగేష్ జన్మదినం సందర్భంగా తన సొంత ఖర్చుతో నగరంలోని ఉర్సు లో గల కన్నతల్లి వృద్ధాశ్రమంలో వృద్ధుల కోసం నాలుగు సీలింగ్ ఫ్యాన్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్ మాట్లాడుతూ అనతి కాలంలోనే సభ్యులందరీ సహకారంతో 100 సేవా కార్యక్రమాలు చేయడం పట్ల ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు సభ్యులందరి సహకారంతో నిర్వహించి ఆదరణ లేని వ్యక్తులకు అండగా ఉంటూ, పలువురికి ఆదర్శంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, ఉపాధ్యక్షుడు అనుమాండ్ల రాజేందర్, కోశాధికారి మండల లక్ష్మణ్, సలహాదారు ప్రతాపగిరి గణేష్, ఆశ్రమం నిర్వాహకుడు కొండమీది రాజన్ బాబు, గ్రూప్ సభ్యులు గంగిడి ధర్మారెడ్డి, బడుగు రాము, బైరిశెట్టి కార్తీక్, గుర్రపు రామ్ చందర్, సింగారపు చిరంజీవి, పెరుమాండ్ల శ్రవణ్, బొల్లం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర నుండి అక్రమంగా తరలిస్తున్న గడ్డి మందు పట్టివేత

**ఎస్సై కే.పవన్ కుమార్**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** మహారాష్ట్ర నుండి అడవి ముత్తారంకు అక్రమంగా తరలిస్తున్న గడ్డి మందు (గ్లాయిసిల్ ) ను మహాదేవపూర్ ఎస్సై కే.పవన్ కుమార్ పట్టుకున్నారు. అంబటిపల్లి లో పెట్రోలింగ్ చేస్తుండగా మేడిగడ్డ వద్ద నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లగా



అనుమానాస్పదంగా ఒక మనిషి అటు ఇటు తిరుగుతూ కనిపించగా అతన్ని అపి అతని దగ్గర ఉన్న ఒక సంచి ని తనిఖీ చేయగా 15 బాటిల్ ల గడ్డి మందు కనపడగా వెంటనే 15 బాటిల్ ల గడ్డి మందు ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి

**-పివైఎల్ - పిడిఎస్యూ నాయకులు-ఎంపీడీవో కి వినతి పత్రం ఇచ్చిన పివైఎల్- పిడిఎస్యూ నాయకులు**



**గార్ల,ఆగస్టు 20(ప్రజా జ్యోతి):** ఇటీవల గార్ల మండలం లో కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీ మొత్తం అస్తవ్యస్తంగా తయారై దోమలు విపరీతంగా పెరగడం వల్ల డేంగ్యూ మలేరియా సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నది కావున ప్రభుత్వం స్పందించి వెంటనే గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యల మీద దృష్టి పెట్టి ఫాగింగ్ నిర్వహించి బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేసి ప్రజలను ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రగతీ శీల యువజన సంఘం (పివైఎల్) ప్రగశీల విద్యార్థి సంఘం పిడిఎస్ యూ నాయకులు ఈరోజు గార్ల ఎంపీడీవో కి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ గార్ల మండలం వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఇప్పటికే డెంగ్యూ కేసులు నమోదైనవి అవి పెరగకుండా జిల్లా యంత్రాంగం ముందు చూపుతో గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి మెడిసిన్స్ అందించాలని హెల్త్ మీద చైతన్యపర్చవలసిన బాధ్యత వైద్య బృందాల మీద ఉన్నదని వారు అన్నారు. కార్యదర్శిలు గ్రామాల్లో పారిశుద్ధ్యం మీద దృష్టి పెట్టి దోమల మందు చల్లించాలని డెంగు మలేరియా సీజనల్ వ్యాధిని అరికట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేయడం జరిగింది. లేని యెడల భవిష్యత్తులో గ్రామాల్లో ప్రజలందరిని సమీకరించి డిఎంహెచ్ఓ ఆఫీస్ ముందు ధర్నాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు .

ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు పి వై ఎన్ రాష్ట్ర జిల్లా మండల నాయకులు సిహెచ్ గణేష్,భువనగిరి మధు, సోమ పాపన్న,బట్టు చైతన్య,నాగరాజు,గౌని భద్రయ్య,కూసోని బాబురావు, గుడి చుట్టూ శంకర్,పాక వీరన్న,వాంకోడోతు కొండయ్య,నెత్తికొప్పల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 20:** గణపురం మండలం లక్ష్మరెడ్డి పల్లి లో పవిత్ర శ్రావణమాసం పురస్కరించుకుని చివరి బుధవారం పోచమ్మ తల్లికి బోనాలతో మొక్కులు సమర్పించుకున్నారు. ఎంతో నియమ నిష్ఠలతో మహిళలు ఉపవాస దీక్షలు చేపట్టి అమ్మవారిని పూజించారు. డప్పు వాయిద్యాల నడుమ,శివ సత్తుల పునకాలతో గ్రామ వీధులలో ఊరేగింపుగా బోనాలు నెత్తిన ఎత్తుకుని పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పోచమ్మ తల్లి దగ్గరికి చేరి వైభవంగా వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో పాటు పాడిపంటలు సమృద్ధిగా పండాలని పోచమ్మ తల్లి ని కోరుతూ కోళ్లు,పొట్టేలను అమ్మవారికి బలి ఇచ్చి నైవేద్యంగా సమర్పించారు. ఇట్టి కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోకరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.




## గణపురంలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 20:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను బుధవారం గణపురం మండలలి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్,మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్



గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్, గుర్రం తిరుపతి గౌడ్, గుర్రం సదానందం యువజన నాయకులు దూడపాక పున్నం, సీనియర్ నాయకులు, ఇమ్మడి వెంకటేశ్వర్లు, రామగిరి సంపత్, సుధాకర్ రెడ్డి, ఆలూరి మొగిలయ్య, ఎస్ కే జానీ. మోషే. గణేష్. తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐని కలిసిన మండల బీజేపీ నాయకులు

**గణపురం ప్రజజాజ్యోతి ఆగస్టు20 :** గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ రావును బుధవారం మండల బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సోమా దామోదర్, దుగ్గిశెట్టి పున్నం చందర్, మహిళా నాయకురాలు బొల్లం అరుణ, మండల ప్రధాన కార్యదర్శి చెలమల ప్రవీణ్, కోశాధికారి వడ్డెం రాజశేఖర్, బిల్లా దేవేందర్, రేపాక సంతోష్,




భూక్యా హరిలాల్, దూడపాక సతీష్, సందీప్, దూడపాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**– పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 20:** గణపురం మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మొరంచ వెంబడి నీట మునిగిన వరి పొలాలను అంచనావేసి రైతులకు నష్టపరిహారం అందించాలని గణపురం మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి పంటలు పూర్తిగా దెబ్బతిందని పొలాల్లో ఇసుక మేటలు పెట్టాయని పత్తి పంట నష్టం జరిగిందని పంట నష్టం విషయంలో ప్రభుత్వం స్పందించి వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నష్టం అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు పూర్ణచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీలో పాలకవర్గాలు లేక వర్షాల కారణంగా దోమల నివారణలో జాప్యం జరుగుతుందని అధికారులు వెంటనే స్పందించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని కోరారు.

# ఓసీ త్రీ మట్టిని ఉంచితంగా అందించాలి

**-ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత-బిజెపి మండలపార్టీ అధ్యక్షులు ఊర నవీన్ రావు**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 20:** గణపురం మండలంలోఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఓసీ త్రీ మట్టిని ఉంచితంగా అందించాలి బీజేపీ మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్ కు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపురం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో అర్హులైన లబ్దిదారులు ఇండ్లు నిర్మించుకుంటున్నారు. అయితే గృహ నిర్మాణంకు మట్టి తప్పనిసరి అవసరం ఏర్పడుతుంది, కానీ ఆయా గ్రామ పంచాయతీల్లో మట్టి లభ్యత లేకపోవడం, ఉన్న ప్రాంతంలో మట్టి తీసేందుకు ఇరిగేషన్, రెవెన్యూ శాఖ నుండి అనుమతి లేకపోవడంతో ఇంటి నిర్మాణ లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని 17 గ్రామపంచాయితీల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి లబ్ధిదారులకు ఆయా గ్రామ పరిధిలో మట్టి లభ్యత లేదనందున సింగరేణి ఓసీ త్రీ మట్టిని సింగరేణి అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇప్పించాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సోమా దామోదర్, దుగ్గిశెట్టి పున్నంచందర్ బొల్లం అరుణ చెలమల్ల ప్రవీణ్ పటేల్ రాజశేఖర్ హరిలాల్ సంతోష్ సతీష్ దేవేందర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేంకటాపురంలో ఘనంగా పోచమ్మతల్లికి బోనాలు

**-పోటెత్తిన భక్తులు..అమ్మవారికి ఒడిబియ్యం బోనాలు సమర్పించిన మహిళలు**

**-ఆకట్టుకున్న శివసత్తుల పూనకాలు పోతరాజుల విన్యాసాలు**



**సంగెం,ఆగస్టు20(ప్రజాజ్యోతి):** మండలంలోని వెంకటాపురం గ్రామంలో పోచమ్మ బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే పోచమ్మ దేవాలయం భక్తులతో కిటకిటలాడాంధి. అంటువ్యాధుల బారి నుంచి ప్రజలను కాపాడు తల్లీ అంటూ పోచమ్మను గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో కొలిచారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని,పంటలు బాగా పండాలని వేడుకున్నారు. ఈ వేడుకల్లో పెద్దగొల్ల యాదవ సంఘం కుల పెద్ద మనిషి గ్రామ బొట్టు దారుడు న్యాల అశోక్ యాదవ్,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలి

**జ్వరం ఉంటే ర్యాపిడ్ టెస్టులుచెపించుకోవాలి-మెడికల్ ఆఫీసర్ : డాక్టర్ హరికృష్ణ**



**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** దోమల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, నీటి ట్యాంకులపై మూతలు పెట్టుకోవాలని, శరీరం పై పూర్తిగా దుస్తులు ధరించాలని, కిటికీలు, దర్వాజాలకు మేష్ లు వాడాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ అన్నారు. ఆగస్టు 20 ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం మొండ్రాయి పల్లె దవాఖాన సందర్శించారు. దోమల పట్ల జాగ్రత్తలను పాటించాలని సూచించారు. దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, జ్వరాలతోపాటు రకరకాల వ్యాధులు వస్తాయని తెలిపారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తి అధికంగా ఉండటం వలన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. జ్వరం సోకినట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్లలో రాపిడ్ టెస్టులను ఉపయోగించుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన మొండ్రాయి ఎంఎల్ హెచ్ పి స్నేహలత, ఏఎన్ఎంలు, ఆశాలు, సబ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి, ఆగస్టు 20 ప్రజా జ్యోతి:** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ కుంట వినోద–ప్రభాకర్అమ్మ కుంట బుచ్చమ్మ ,ఇటీవల ఆనారోగ్యంతోమరణించగావారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిప్రగాడసానుభూతితెలియజేసినపాలకుర్తినియోజకవర్గశాసన సభ్యురాలుయశస్విని ఝాన్సీ రెడ్డి.ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,రాయపర్తి మండల ముఖ్య నాయకులు,పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకరికి 14 రోజుల రిమాండ్

**శాయంపేట ఆగస్టు 20 ప్రజా జ్యోతి:** ఒకరికి 14 రోజుల రిమాండ్ విధించిన కోర్ట్,ఎస్సై పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మైలారం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి బస్టాండ్ దగ్గర్లో ఉన్న మూల రాజు కిరాణం షాపు షట్టర్ కు వేసిన తాళం పగలగొట్టి అదే గ్రామానికి చెందిన ఆకారపు కుమారస్వామి తాను వేసుకున్న పథకం ప్రకారం కిరాణం షాపులో చేరబడి గళ్ళ పెట్టెలోని ఉన్న 10,000 వేల రూపాయలను దొంగతనం చేయగా అతనిని పట్టుకొని అరెస్ట్ చేసి పరకాల మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా 14 రోజుల రిమాండ్ విధించడం జరిగిందని తెలిపారు. మండల ప్రజలను దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ లో మొదటి స్థానంలో నిలిచిన డిస్నీల్యాండ్ విద్యార్థులు




**దామెర, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** ఆగస్టు 20వ తేదీన వరంగల్, హనుమకొండ జిల్లా స్థాయిలలో కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియం లో నిర్వహించిన తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ లో దామెర మండలం ఒగులాపూర్ లోని డిస్నీల్యాండ్ ఇ–టెక్నో స్కూల్ విద్యార్థులు చక్కటి ఎగ్జిబిట్స్ ప్రదర్శించి ఓపెన్ వెల్ ఆర్గానిక్ ఫామ్ అనే అంశంపై జిల్లా స్థాయిలో ఏం నితిన్ మరియు దాసరి చరణ్ లు 9వ తరగతి ప్రథమ స్థానం సాధించడం పట్ల పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య,దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం, డైరెక్టర్లు బాలుగు శోభా రాణి, దయ్యాల రాకేష్ భాను, దయ్యాల దినేష్ చందర్ గార్లు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఎంపికైన విద్యార్థులను ఎన్.ఐ.టి ప్రొఫెసర్ లక్ష్మా రెడ్డి గారు, ప్రొఫెసర్ మరియు సైంటిస్ట్ డా. ఇస్తారి, జువాలజీ హెచ్.ఒ.డి ఈసం నారాయణ, ముంబై నుండి వచ్చిన శాస్త్రవేత్తల చేతుల మీదుగా బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందుకున్నారు. ఇందుకు కృషి చేసిన గైడ్ టీచర్స్ ఎస్. శివాజీ, సి.హెచ్.మధు, ఎం. రాజిరెడ్డి, సి.హెచ్. ప్రసాద్, ఎం. సురేష్ బాబు, పి.రవికుమార్, ఎస్.కుమార్, ఎన్.భవ్య మరియు సహజ గార్లను పాఠశాల యజమాన్యం అభినందించింది.

## జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ



**ఆత్మకూరు, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని సీఐ సంతోష్ అన్నారు. బుధవారం సాయంత్రం ఆత్మకూరు లో జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేశారు. వాహన దారులు ప్రభుత్వ నిషేధిత మాదక ద్రావ్యలు, గుట్కా, తరలిస్తే చర్యలు తప్పవని అన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపకూడదని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. పెండింగ్ చలన్స్ చెల్లించాలని అన్నారు.ఎస్సై సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి మండలంలో పర్యటించిన మినిస్టర్ ఓఎస్డీ



**భీమదేవరపల్లి, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** స్థానిక సమస్యలపై మండలంలోని కార్యకర్తలతో సమావేశాలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం ఓఎస్డీ శ్రీనివాస్ రెడ్డి మండలం లోసమావేశమయ్యారు.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మినిస్టర్ ఓఎస్డీ శ్రీనివాస్ రెడ్డి బుధవారం పర్యటించారు. మండలంలోని మల్లారం, ధర్మారం, కొత్తకొండ, చంటయ్యపల్లి, ముస్తాపూర్ ,గొల్లపల్లె తదితర గ్రామాలలో గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలపై వినతులు స్వీకరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై ఆరా తీశారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఆర్డబ్ల్యూఎస్ డీఈ,ఎం పి ఓ నాగరాజు, ఏవో పద్మ, డిప్యూటీ తాసిల్దార్ సూర్య నాయక్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, పి ఆర్ ఏ ఈ వినయ్ రెడ్డి, ఎస్సై సాయిబాబు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టి పెల్లి ఐలయ్య, నాయకులు పిడిశెట్టి కనకయ్య, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, యాటపోలు శ్రీనివాస్ , సిద్దమల్ల వెంకటేష్, కంతుల నరేందర్ ,గుర్రాల భాస్కర్ రెడ్డి, జోడుమంతల వెంకటస్వామి, సిద్దమల్ల రాజమౌళి, డబ్బా శంకర్ , శ్రీకాంత్, వల్లెపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బోధనోపకరణల ద్వారా మెరుగైన ఫలితాలు
### మండల విద్యాశాఖ అధికారి యం.ఐలయ్య




**నర్మెట్ట (జనగామ) ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** ఉపాధ్యాయులు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (బోధనోపకరణాల) ద్వారా విద్యార్థులకు సులభ మార్గం లో భోధన చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారి యం.ఐలయ్య పేర్కొన్నారు. బుధవారం నర్మెట్ట మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో మండల స్థాయి టీ.ఎల్.ఎం మేళా నిర్వహించారు. మండలం లోని అన్ని ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాలల నుండి ఉపాధ్యాయులు తమ బోధనోపకరణాలు ప్రదర్శించారు. ఇందులోని విజేతలు త్వరలో జరిగే జిల్లా స్థాయి మేళాలో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో హడాక్ మానిటరింగ్ అధికారి బి. శ్రీనివాస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నీలం వేణు, గోపాల్ రెడ్డి, కమల న్యాయ నిర్నేతలు వాసుదేవ రెడ్డి పద్మ శామ్యూల్ ఆనంద్ శ్యామలాదేవి మరియు ఉపాధ్యాయులు, సి. ఆర్. పి లు పాల్గొన్నారు.

## గోపాలపూర్ గ్రామంలో రైతు అవసరాలపై విద్యార్థుల అధ్యయనం

**-ఎస్. ఆర్. యూనివర్సిటీ విశ్వవిద్యాలయం విద్యార్థులు**

**-డీన్ డాక్టర్ భూపాల్ రాజ్ మార్గ దర్శకత్వంలో**

**-గ్రామ సమన్వయకర్త జి. శ్రీకర్ రెడ్డి పర్యవేక్షణలో**



**ఎల్కతుర్తి ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం గోపాలపూర్ గ్రామంలో ఎస్. ఆర్. యూనివర్సిటీ విశ్వ విద్యాలయం,స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు రూరల్ అవేర్నెస్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాం ( రావేప్ )లో భాగంగా స్వయం సహాయక సంఘాలు (ఎస్ హెచ్ జి ఎస్) పై అధ్యయనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జి. నేహా, ఆర్. గగన, ఆర్. అక్షయ, టి. శివాని, ఎం. సృష్ఠిత పాల్గొన్నారు. వీరు డీన్ డాక్టర్ భూపాల్ రాజ్ మార్గదర్శకత్వంలో గ్రామ సమన్వయకర్త జి. శ్రీకర్ రెడ్డి పర్యవేక్షణలో గ్రామస్తులతో సమగ్ర చర్చలు జరిపారు.విద్యార్థులు ముందుగా గ్రామంలోని స్వయం సహాయక సంఘాలపై సమాచారం సేకరించి,తరువాత గ్రామస్తులతో గ్రూప్ డిస్కషన్ నిర్వహించారు. ఈ చర్చల్లో గ్రామస్తులు తమ ప్రాధాన్యమైన అవసరాలను వివరించారు. సేకరించిన అభిప్రాయాలను విద్యార్థులు వర్గీకరించి,వాటిలో ముఖ్యమైన టాప్-5 అవసరాలు గుర్తించారు. **గ్రామస్తుల టాప్-5అవసరాలు:** 1.బస్ సౌకర్యం. 2,గ్రామ రహదారుల మరమ్మతులు. 3,స్ట్రీట్లైట్ల ఏర్పాటు. 4,వ్యవసాయ మార్కెట్ సౌకర్యం. 5,యూరియా ఎరువుల కొరత నివారణ ఈ అధ్యయనం ద్వారా గ్రామ అభివృద్ధి దిశగా తీసుకోవలసిన చర్యలను గుర్తించడంలో విద్యార్థులు విలువైన సమాచారం సేకరించారు.గ్రామ ప్రజలు కూడా విద్యార్థుల చర్చల్లో ఉత్సాహంగా పాల్గొని,తమ అభిప్రాయాలను తెలియజేశారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా

**అధికార పార్టీ నాయకులు వేధింపులు తట్టుకోలేక యువకుడి ఆత్మహత్యయత్నం**

**బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.**



**పరకాల, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి):** అధికార పార్టీ నాయకుల వేధింపులు తట్టులేక తనను కాపాడాలని పరకాల పోలీస్ స్టేషన్ లో పొలిసు అధికారుల ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నడికూడ మండల కేంద్రానికి చెందిన తాళ్ల శ్యామ్ రాజును పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం రోజున పరామర్శించారు. శ్యామ్ రాజు ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, మీకు అండగా నేను ఉంటానని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ కి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**శాయంపేట ఆగస్టు 20 ప్రజా జ్యోతి :** నేడు భారతదేశ యువత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ని స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు చారిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. ఐటీ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. విప్లవాత్మకమైన చైతన్యానికి కారణం రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఇండియా ప్రపంచంతో పోటీ పడుతుందని గుర్తించింది రాజీవ్ గాంధీ అని అన్నారు. టెక్నాలజీ మాత్రమే కాకుండా సామాజిక చైతన్యం ఉన్న వ్యక్తి రాజీవ్ గాంధీ అని వెల్లడించారు. మహిళలకు ప్రాధాన్యం ఉండాలని మహిళా సాధికారతకు అడుగులు వేసిన గొప్ప వ్యక్తి అని గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి , బాసని మార్కండేయ, ఏరుకొండ శంకర్, మోతే వెంకన్న, గోపాల్ రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల కనీస అవసరాలు తీర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం

**శాయంపేట ఆగస్టు 20 ప్రజా జ్యోతి :**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కనీస అవసరాలు తీర్చలేని దుస్థితిలో ఉందని కాట్రపల్లి మాజీ ఎంపిటిసి షేక్ అనీఫా గౌస్ ఆరోపించారు. మండలంలోని కాట్రపల్లి గ్రామం నుండి గంగిరేణి గూడెం గోరుకొత్తపల్లి రేగొండ భూపాలపల్లి కాళేశ్వరం వెళ్ళుటకు నర్సంపేట నుండి మల్లంపల్లి ద్వారా ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం గత పది సంవత్సరాల క్రితం అప్పటి శాసనసభ స్పీకర్ మధుసూదనా చారి కాట్రపల్లి నుండి గంగిరేణి గూడెం వరకు 1 కోటి 16 లక్షలతో ప్రజల చిరకాల వాంఛను బి టి రోడ్డు వేసి తీర్చడం జరిగిందని అన్నారు. ఇప్పుడు ఆ రోడ్డు పై ప్రజలు కాలినడకన నడవలేని దుస్థితికి నెలకొంది అన్నారు. గత 20 నెలలుగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని విస్మరించిందని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి అనేక రోగాలబారిన ప్రజలు పడుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించక కేంద్రప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు రాకుండా రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తుందని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసి గ్రామపంచాయతీ



ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు చొరవ తీసుకొని రహదారిని మరమ్మత్తు చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ ప్రజలు బాబు పెద్ద రమేష్ బాబు, సాంబయ్య పాక చిన్న రాజయ్య తిరుపతి బాబు శ్రీను బైకని సాంబయ్య అరే తిరుపతి పోతరాజ్ ఐలయ్య నూనెటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుక

**భీమదేవరపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):**
భారతదేశ మాజీ ప్రధాని,భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను మండలంలోని కొత్తకొండ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు..బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ , కొత్తకొండ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఆయన జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ..రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను ముఖ్యంగా శాస్త్ర సాంకేతిక విప్లవానికి నాంది పలికిన ఆయన దూరదృష్టిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య ,కాంగ్రెస్ నాయకులు పిడిశెట్టి కనకయ్య, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధమల్ల వెంకటేష్ , యాటపోలు శ్రీనివాస్ ,కంతుల



నరేందర్, ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ డైరెక్టర్ గుర్రాల భాస్కర్ రెడ్డి, జోడుమంతల వెంకటస్వామి, సిద్ధమల్ల రాజమౌళి డబ్బా శంకర్, నరేందర్ గౌడ్, కిషోర్ ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణపై ప్రదర్శన

**పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అన్న ప్రసన్న కుమారి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 20:**
వరల్డ్ మస్కిటో డే సందర్భంగా పెద్దపల్లి వైద్య ఆరోగ్యశాఖ కీటక జనిత వ్యాధుల నివారణ విభాగం ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి స్థానిక బస్టాండ్ నందు దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్న ప్రసన్న కుమార్ పాల్గొని మాట్లాడారు. దోమలు కుట్టడం వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధులు వస్తాయి. దోమల నివారణకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నాము. ఈ దోమల నివారణ చర్యలను ఇంకా ఉధృతం చేయాలనే ఈ సంవత్సరం నినాదంతో ముందుకు పోదామని అన్నారు. దోమలు పెరగకుండా, కుట్టకుండా వ్యక్తిగతంగా , సమాజపరంగా చర్యలు తీసుకోవాలని తద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించవచ్చు అని అన్నారు. వ్యక్తిగత జాగ్రత్తలు: దోమలు కుట్టకుండా శరీర భాగాలను పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను వాడాలి. ఇంటి కిటికీలకు ద్వారాలకు దోమతెరలను (మెష్ ) వాడాలి. సాయంత్రం వేళలో కిటికీలను తలుపులను మూసి ఉంచాలి. మస్కిటో కాయిల్స్, మస్కిటో రిఫలెంట్స్ వాడాలి. **సమాజపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు:** ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి ముఖ్యంగా కొబ్బరి చిప్పలు ఖాళీ టైర్లు సీసాలు , రోల్లు మొదలగువు వాటిలలో నీళ్లు నిలుస్తాయి కావున అటువంటి వాటిని ఆరు బయట ఉంచకూడదు. కూలర్లోని నీటిలను ప్రతిరోజు తొలగించాలి. వారం కు ఒకసారి నీటిని నిల్వ వుంచుకునే డ్రమ్ములు, ట్యాంక్ లు ఖాళీ చేసి డ్రై డే పాటించాలి. నీటి గుంటలు ఉన్నచో పూడ్చి వేయాలి. పూడ్చలేని నీటి గుంటలలో ఆయిల్ బాల్స్ వేయాలి. నీటి గుంటలను గుర్తించి పూడ్చి వేయడం, ఆయిల్ బాల్స్ వేయడం లేదా పనికి రాని ఆయిల్ చల్లడం, అందులో ముంచిన గుడ్డ లను బాల్స్ లా చేసి వేయాలి.ప్రజలు వ్యక్తిగత దోమల నివారణ చర్యలు చేపడుతూ జ్వరం వచ్చిన యెడల వారి సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రుల యందు సంప్రదించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. శ్రీరాములు దోమల నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉమామహేశ్వర్, సబ్ యూనిట్ ఆఫీసర్లు రవీందర్, అంజయ్య, ఇతర వైద్య సిబ్బంది రాజబాబు, అఫ్రోజ్, రాకేష్ మొదలగువారు పాల్గొన్నారు.

# ఆర్చి నిర్మాణం అలసత్వంపై కలెక్టర్ ఆగ్రహం



**కాళేశ్వరం, ఆగస్టు 20.ప్రజాజ్యోతి:**
పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో గోదావరి ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణంలో అలసత్వం వహించిన దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం కాళేశ్వరం గోదావరి నది వద్ద వరద ఉధృతి పరిశీలించేందుకు వచ్చిన కలెక్టర్ గోదావరి ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆర్చి నిర్మాణంలో ఎందుకు జాప్యం జరుగుతుందని దేవాదాయ శాఖ ఏ ఈ అశోక్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సరస్వతి పుష్కరాల సమయం నుండి నేటి వరకు ఇలానే ఉందని ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేకపోయారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్చి నిర్మాణ పనులు.పూర్తి చేయాలంటే ఇపుడు వర్షాలు వస్తున్నాయని కారణాలు చెప్పడం సరికాదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ప్రజల సౌకర్యం దృష్ట్యా నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసి, అవసరమైన మరమ్మత్తులు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు.

# అత్తింటి వేధింపులకు వివాహిత ఆత్మహత్య

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 20 ,ప్రజాజ్యోతి:**భర్త,అత్తామామలు,ఆడపడచు పెడుతున్న వేధింపులు భరించలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన కరీంనగర్ వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రామచందర్ రావు కథనం ప్రకారం కామారెడ్డి జిల్లాకు చెందిన అబ్రమ్ జ్ఞానేశ్వర్,భావన(26) దంపతులు వీరికి ఒక్క సంతానం.వీరికి 2023 నవంబర్ లో 16 తులాల బంగారంతో పాటు లక్ష రూపాయల కట్నం ఇచ్చి తల్లిదండ్రులు వివాహం జరిపించారు,పెళ్లయిన సంవత్సరం తర్వాత తన భర్త అబ్రమ్ జ్ఞానేశ్వర్,అత్త, మామలు అయిన సంగమని, అంజయ్య,చిన్న ఆడపడుచు అయిన శ్యామల అధిక వరకట్నం కోసం భావనను సూటిపోటి మాటలతో వేధింపులకు గురి చేస్తూ వచ్చారు,దీంతో ఆమె మంగళవారం రాత్రి కరీంనగర్ భగత్ నగర్ లో కిరాయికి ఉంటున్న ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి క్యాస కిష్టయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు,

# పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**కోనరావుపేట:ఆగస్టు. 20(ప్రజా జ్యోతి):**
కొనరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోరుతూ చలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించారు ఇందులో భాగంగా డీఏ బకాయిలు విడుదల చేయాలని పిఆర్సి అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మురళి నాయక్ మండల అధ్యక్షులు వెంగళ మహేష్ మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి వెంకటేష్ రాష్ట్ర బాధ్యులు దరిపెల్లి గంగాధర్ బి శ్రీనివాస్ జిల్లా బాధ్యులు పోతుగంటి శ్రీనివాస్ బాల్రెడ్డి కొట్టి శ్రీనివాస్ ఎం శ్రీనివాస్ వెంగల్ రవి పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యదర్శిని సన్మానించిన మండల నాయకులు

**కోనరావుపేట:ఆగస్టు.20(ప్రజా జ్యోతి):**
భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శిగా నియమితులైన గోపాడి సురేందర్ రావు ను మండల కేంద్రంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.